'చమర్తి' ప్రమాణస్వీకారంలో 'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి అన్నమయ్య నూతన జిల్లా అధ్యక్షులుగా చమర్తి జగన్ మోహన్ రాజును నియమించిన సందర్భంగా శుక్రవారం మదనపల్లి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చంగల్ రాయుడు పాల్గొని సభలో ప్రసంగించారు. జగన్మోహన్ రాజును, శ్రీనివాసులు రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ ఇన్‌ఛార్జులు జనసేన పార్టీ నేతలు, రాష్ట్ర, పార్లమెంట్, అసెంబ్లీ, మండల, గ్రామ, వార్డు స్థాయి పథాధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగన్మోహన్‌రాజు ప్రమాణ స్వీకారానికి హాజరైన బత్యాల

ఉద్యోగుల సొమ్మును దోపిడీ చేసేందుకే జిపిఎస్

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఓబులు

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు సొమ్మును దోపిడీ చేసేందుకే జగన్ ప్రభుత్వం జిపిఎస్‌ను తెరపైకి తెచ్చిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాత పెన్షన్ సాధనకై చేస్తున్న నిరవధిక దీక్ష రెండవ రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా దీక్షా శిబిరానికి రాష్ట్ర సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రస్తుత జగన్ పాలన నియంతృత్వ పోకడలతో ఉద్యమాలను అణచివేసే దిశగా సాగుతుంది అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బిల్లా హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత జిపిఎస్‌లో లోపాలు చాలా ఉన్నాయని, ఉద్యోగులు కాంట్రిబ్యూట్ చేసేటువంటి సొమ్మును ప్రభుత్వం దోపిడీ చేయాలనే కుట్రతో ఉంది అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులంతా ఓట్ ఫర్ ఒపిఎస్ ఆలోచనలో ఉన్నారని మున్ముందు జరగబోయే ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని వెంటనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రామ్ పురుషోత్తం దీక్ష శిబిరం వద్దకు వచ్చి యుటిఎఫ్ నాయకుల ఆరోగ్యం క్షీణించిందని స్వయంగా తెలుసుకొని డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ చంద్రశేఖర్, జిల్లా సిపిఎస్ కన్వీనర్ సివి రమణమూర్తి ,జిల్లా కార్యదర్శి పురం. వెంకటరమణ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు దావుద్దీన్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్ర రెడ్డి, యూటిఎఫ్ జిల్లా మహిళా కార్యదర్శి గంగాదేవి , సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఎపిసిపిఎస్ఇఎ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఫయాజ్ యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగుల జీవితాలతో చెలగాటం :ఆర్ఆర్

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలోని ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ధ్వర్యంలో కలెక్టరేట్ ఎదురుగా పాత పెన్షన్ సాధనకై చేపట్టిన నిరసన దీక్షను మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్‌రెడ్డి సందర్శించి ఉపాధ్యాయులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాదయాత్ర సందర్భంగా ఎన్నో మాయమాటలు చెప్పి ఉపాధ్యాయ, ఉద్యోగులను నమ్మించి అధికారంలోకి వచ్చాక నిలువునా మోసం చేశారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని,పిఆర్సిని విడుదల చేస్తామని, పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని హామీలు గుప్పించి ఉద్యోగుల చేత ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను చర్చ ద్వారా పరిష్కరించడమే కాకుండా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాల కల్పనకు టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, రాయచోటి మండల టిడిపి అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి,యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హరిప్రసాద్,జాబీర్,పట్టణ నాయకులు ఫయాజ్ తదితర ఉపాధ్యాయులు,ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

దీక్షను అడ్డుకున్న ఎంపిడిఒ

రాజంపేట అర్బన్ : సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ నాయకులు శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. దీక్షకు అనుమతి లేదంటూ ఎంపీడీవో ఫణి రాజ కుమారి దీక్షను అడ్డుకున్నారు. దీంతో ఉపాధ్యాయులు, ఎంపిడిఒ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీక్ష శిబిరాన్ని కూడా తొలగించినప్పటికీ యుటిఎఫ్ నాయకులు మధ్యాహ్నం వరకు దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఎంపిడిఒ అందుబాటులో లేకపోవడంతో రెండు రోజుల కిందట ఏవో బాల మునిస్వామికి ముందస్తు సమాచారం ఇచ్చామన్నారు. ఎంపీడీవో ఫణి రాజకుమారి ఉన్నతాధికారుల ఒత్తిడితో తమ వద్ద ఎలాంటి వివరణ కూడా తీసుకోకుండా దీక్షా శిబిరాన్ని తొలగించడం బాధాకరమని అన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించుకునేందుకు శాంతియుతంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపే హక్కు కూడా తమకు లేదా అని ప్రశ్నించారు. యుటిఎఫ్ నాయకుల దీక్షకు సిఐటియు జిల్లా అధ్యక్షులు రవికుమార్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. శుక్రవారం దీక్షలో యుటిఎఫ్ నాయకులు జి.నాగేంద్ర, చంగల్ రాజు, కవలకుంట్ల పాపయ్య, కే.రామచంద్ర, ఉదయ్ భాస్కర్, విశ్వనాథ్, నరసింహారావు, రఫీ పాల్గొన్నారు. వీరి దీక్షకు ఉపాధ్యాయులు నాగేశ్వర గౌడ్, వెంకటసుబ్బయ్య, సాంబశివరావు, శ్రీనివాసులు, సి.వెంకటసుబ్బయ్య, ఈశ్వరయ్య, తులసమ్మ, అరుణాదేవి, భాగ్యలక్ష్మి, లలిత దేవి, ఉపాధ్యాయుడు ఎస్.వి సుబ్బరాజు, సుబ్రహ్మణ్యం పాల్గొని దీక్షకు తమ సంఘీభావం తెలిపారు.

స్పందన సమస్యలకు శాశ్వత పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-రామాపురం

జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో రంగస్వామి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు స్పందన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాల పరిమితిలోగా సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రజల సమస్యలు గ్రామాలలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో జగనన్నకు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. కార్యక్రమం ద్వారా దాదాపు 90 శాతం వరకు ప్రజల సమస్యలు గ్రామాలలోనే పరిష్కార మవుతాయన్నారు. మండల స్థాయి స్పందన కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు పరిష్కర మవుతున్నాయన్నారు. అన్ని శాఖల హెచ్ఒడిలు జగనన్నకు చెబుదాం. స్పందన కార్యక్రమానికి రావడం జరిగిందని ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ , ఎమ్మెల్యే

రామాపురం మండలం, నల్లగుట్టపల్లి గ్రామానికి చెందిన ఎస్. వెంకటలక్ష్మి తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ కు స్పందన కార్యక్రమంలో అర్జీ సమర్పించారు.అదే గ్రామానికి చెందిన కె .ఇమామ్ సాబ్, సర్వేనెంబర్ 625 లో 7.36 ఎకరాల భూమి సర్వే చేసి పాసు బుక్కులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సరస్వతిపల్లెకు చెందిన షేక్ దర్బార్ సర్వేనెంబర్ 441/1 లో 3.11 ఎకరాల భూమి రీ సర్వే చేశారని, రీసర్వేలో 90 సెంట్లు భూమి తక్కువ వచ్చిందని కలెక్టర్‌కు విన్నవించారు. హసనాపురం గ్రామానికి చెందిన బుల్లినేని రాజా తనకు ప్రస్తుతం రూ. 3 వేల రూపాయలు వికలాంగుల పెన్షన్ వస్తుందన్నారు. తనకు వందశాతం వికలాంగత్వం ఉందని ఈ పెన్షన్‌ను రూ. 5 వేలు వరకు పెంచాలని కోరారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిపి జనార్దన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్‌పిటిసి మానస వెంకటరమణ, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, జిల్లా, మండల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆకేపాటి సేవలు అభినందనీయం

- రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి సేవలు ప్రశంసనీయమని రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆకేపాడులోని అమర్నాథ్ రెడ్డి ఎస్టేట్‌లో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిథున్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలో ఆకేపాటి తన సేవలను విస్తృత పరుస్తున్నారని తెలిపారు. పేదలకు నిత్యాన్నదానం, ఉచిత వివాహాలు, ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించడంతోపాటు ప్రతి ఏటా గర్భిణులకు ఒక సోదరుడిలా సీమంతాలు నిర్వహిస్తూ ఆడపడుచులకు అండగా నిలిచి భరోసా కల్పించడం ప్రశంసనీయమని అన్నారు. అమర్ నాథ్ రెడ్డి 19 ఏళ్లుగా కార్యక్రమాన్ని దీక్షతో నిర్వహిస్తున్నారని తెలిపారు. స్త్రీ మాతృమూర్తిగా సంపూర్ణత్వాన్ని పొంది, దేశానికి భావిభారత పౌరులను అందించే గర్భిణీ మహిళలను పసుపు-కుంకుమలు, చీర, సారె పెట్టి గౌరవించుకోవడం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రాజంపేట, రైల్వే కోడూరు శాసనసభ్యులు మేడా మల్లిఖార్జున రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మహిళా పక్షపాతిగా నిలిచారని, అదే కోవలోనే జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మహిళలను ఆదరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పీడీ పద్మజ, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, వైసిపిముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఐసిడిఎస్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళలకు సీమంతాలు చేస్తున్న జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

రాజంపేట నియోజకవర్గంలో ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట మున్సిపాల్టీలో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అనేక దశాబ్దాలుగా 16వ వార్డు సుద్ధ గుంతలు ప్రాంతంలో వర్షం కురిస్తే నీరు నిల్వ ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతుండే వారని, అందువల్ల రోడ్డు నిర్మించడంతో సమస్య పరిష్కారం అయిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, వైయస్‌ఆర్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతికి ముందడుగు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించిన అఖిలపక్ష సంఘాలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఐక్య రాజ్య సమితి షరతులు ఉల్లంఘించి పాలస్తీనా పై ఇజ్రాయిల్ భీకర యుద్ధం చేయడాన్ని రాయచోటి ముస్లిం మైనార్టీలు, ప్రజా సంఘాలు, సిపిఎం, సిపిఐ, మహిళా సంఘాలు రాజకీయపార్టీ కలిసి పట్టణంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించాయి. ఠాణా దగ్గర నుంచి బంగ్లా వరకు జాతీయ జెండాలు చేత బట్టి ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేశారు. మైనార్టీ యువ నాయకులు యస్ .సగీర్ షాహుల్ హమీద్ అధ్యక్షతన వహించారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జి. ఓబులు మాట్లాడుతూ యుద్ధంపై మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సరైంది కాదన్నారు. మెడికల్ కిట్లు పంపించాలని కోరారు. రాష్టంలో నే రాయచోటి మైనార్టీలు నిర్వహించిన శాంతి ర్యాలీ అభినందనీయం ఆదర్శనీయమని కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి నరసింహులు మాటాడుతూ చిన్న పిల్లలపై దాడి చేయడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు యస్ అల్లా బకాష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పాలస్తీనా పై జరుగుతున్న క్రూరమైన దాడిని కులమతాలకతీతంగా ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ యస్ ఫయాజ్‌బాషా మాట్లాడుతూ ప్రపంచంలో శాంతిని నెలకొల్ప డానికి ముందుకొచ్చిన అందరినీ అభినందించారు. వైసిపి మదనపల్లి నియోజ కవర్గం పరిశీలకులు కె హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ బలహీనమైన పాలస్తీనాను అంతం చేయాలని ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేసిన అమెరికా సామ్రాజ్యవాద అవకాశాల వాద రాజకీయ విధానం ఎండగడుతూ భవిష్యత్లో ఇజ్రాయిల్‌కు ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి యస్ గాజుల ఖాదర్ బాష మాట్లాడుతూ పాలస్తీనా పసిబిడ్డ లమీద ఆసు పత్రుల మీద దాడి చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీని వాసులు, నాయకులు ఎ. రామాంజులు, కె నాగబసిరెడ్డి, యస్. ఫయాజ్ జి మాధవయ్య బి రెడ్డెయ్య సాంబశివ రంగారెడ్డి సరోజ, మైనారిటీ నాయకులు మౌలానా వింగ్ ఇందాదుల్లా ఖాస్మి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాదర్ వలి, ఎన్ఆర్‌సి కన్వినర్ రిజ్వాన్, కార్మిక సంఘాలు, మైనార్టీ నాయ కులు యువత పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష సంఘాల నాయకులు

ఎరువులను పారదర్శకంగా విక్రయించాలి

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలోని అన్ని ఆర్‌బికెలలో పారదర్శకంగా ఎరువుల అమ్మకాలను నిర్వహించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాలులో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అధ్యక్షతన కమిటీ సభ్యులు, వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించే రైతన్నలకు అవసరమైన విధంగా ఆర్బికేలలో అందుబాటులో ఉన్న ఎరువులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పారదర్శకంగా సరఫరా చేయాలి అన్నారు. ఎరువుల నిల్వలు ఉండేటట్లు చూడాలన్నారు. ఇందుకు ఆయా మండలంలో ఎరువులు అవసరమున్న రైతులను ముందుగానే గుర్తించి వారికి అవసరమైన సమయంలో ఎరువులను అందించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉపాధి హామీ పనులను కూడా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేయాలని సూచించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ, ఉద్యాన పంటలపై కలికిరి, అనంతరాజుపేటలలోని శాస్త్రవేత్తలు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయాన్ని ఒక పండుగగా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని జిల్లాలోని రైతన్నలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వ్యవసాయ అధికారులు తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ మాట్లాడుతూ ఆర్‌బికెల ద్వారా ఇప్పటివరకు 8900 మెట్రిక్ టన్నుల ఎరువులు అమ్మా రని, ఇంకా 4500 మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వ ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో అన్ని రకాల ఎరువులు 14000 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఎక్కడా ఎరువుల కొరత గాని విత్తనాల కొరత గాని రానీయకుండా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోడే షావలి, సహాయ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే అభ్యున్నతి :ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సంక్షేమ పథకాలుతోనే పేదల అభివృద్ధి సాధ్యమని వైసిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి మున్సిపాలిటీ ఎస్ఎన్ కాలనీ పరిధిలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి, కౌన్సిలర్లు పోలంరెడ్డి విజయ,మిట్టా గీతతో కలసి అయన గడప గడప కు మన ప్రభుత్వం ప్రారంభించారు. ఎస్‌టి కాలనీ, తిరుపతి నాయుడు కాలనీ, గొల్లపల్లె, మిట్టావాండ్లపల్లె, దేవర దిన్నెపల్లెలలో ప్రతి ఇంటి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ, సమస్యలుపై ఆరా తీస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలనడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందడంలేదని దృష్టికి తీసుకొచ్చినవారి ఎదుటే అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన సాగుతోందన్నారు. సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందన్నారు. ఎన్నికలలోనూ, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోనే ఆదర్శంగా సీఎం జగన్ నిలుస్తారన్నారు. కార్యక్రమం లోమార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి, ఫయాజ్ అహమ్మద్, మురికినాటి వెంకట్రామిరెడ్డి, సుగవాసి శ్యామ్, జావీద్, అమీర్, మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున, డి ఈ సుధాకర్ నాయక్, డి టీ రామాంజనేయులు, పాల్గొన్నారు.

నాయకులకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఇవిఎంల ఎఫ్ఎల్‌సికి పార్టీలన్నీ హాజరు కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా కేంద్రంలో ఇవిఎం ఫస్ట్ లెవెల్ చెక్ (ఎఫ్ఎల్‌సి) కార్యక్రమానికి రాజకీయ పార్టీలన్నీ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ గిరీష పిఎస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో 2024 ఓటరు జాబితా సంక్షిప్త సవరణ అంశంపై వివిధ రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ఇవిఎంల ఫస్ట్ లెవెల్ జరుగుతోంది అన్నారు. ఇందులో ఇప్పటివరకు ఒక్కొక్కటి 650 చొప్పున సీయులు, బియులు, వివి ప్యాట్ లను పరిశీలించారన్నారు. ఇందులో నాలుగు సీయులు, నాలుగు బియులు, మూడు వివి ప్యాట్ లు డిఫెక్ట్ ఉన్నటు గుర్తించామని చెప్పారు. ఈవీఎంల ఈ ఫస్ట్ లెవెల్ కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరవుతున్నారు. కానీ కొన్ని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావడం లేదనీ ఇదొక ముఖ్యమైన కార్యక్రమం అన్ని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నుంచి వచ్చిన దరఖాస్తులన్నిటిని తప్పనిసరిగా పూర్తిగా పరిశీలన చేయాలని నియోజకవర్గ ఇఆర్‌ఒలను ఆదేశించారు. తంబళ్లపల్లి, మదనపల్లి, కోడూరు నియో జకవర్గాలలో రాజకీయ పార్టీల నుంచి అందిన వాటిని ఇంటింటికి వెళ్లి పరిశీలన చేసి పరిష్కరించాలని చెప్పారు. ఒకే డోర్ నెంబర్ పై కంటే ఎక్కువ ఓట్లు ఉన్నవి, జంక్ క్యారెక్టర్ ఓట్లను పక్కాగా తనిఖీ చేయాలన్నారు. ఈనెల 27న ముసాయిదా జాబ్ ఓటరు జాబితా ప్రకటిస్తామని రాజకీయ పార్టీలకు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. సమావేశంలో జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్య నారాయణ, రాయచోటి, రాజంపేట ఆర్‌డిఒలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, ఎల క్టోరోల్ రిటర్నింగ్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డిసిసి అధ్యక్షులు

ప్రజాశక్తి - రాయచోటి

అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు షేక్ అల్లాబకాష్ అన్నమయ్య కలెక్టర్ గిరిషా , జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ , డిఆర్ఓ సత్యనారాయణను శుకరవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం నూతన డిసిసి అధ్యక్షులు షేక్ అల్లాబకాష్‌కు జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అల్లాబకాష్ తో పాటు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నక్రిష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ నరేష్, రాయచోటి పట్టణ అధ్యక్షులు పటాన్ ఖాదర్‌ఖాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అసోసియేషన్ కార్యదర్శి అమరేంద్ర

క్రీడల్లో గెలుపోటములు సాధారణం

ప్రజాశక్తి-పీలేరు

క్రీడల్లో గెలుపోటములు సహజమని అనంతపురం జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి అమరేంద్ర తెలిపారు. పీలేరు నియోజకవర్గం, కెవిపల్లి మండల కేంద్రంలో రెండు రోజులపాటు నిర్వహించిన 6వ సబ్ జూనియర్ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్-23 పోటీల్లో అనంతపురం జిల్లా నుంచి బాలబాలికల జట్లు పాల్గొని హోరాహోరీగా ఆడి సెమీ ఫైనల్ వరకు వెళ్లి వెనుదిరిగారు. వారు అనంతపురానికి తిరిగి వెళుతున్న క్రమంలో శుక్రవారం పీలేరు రైల్వేస్టేషన్‌లో జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి అమరేంద్ర బృందం స్థానిక మీడియాతో మాట్లాడారు. అనంతపురం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ బాల, బాలికల జట్లు పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయి జట్లతో తలపడి, మంచి ప్రతిభ చూపి, సెమీ ఫైనల్ వరకు వెళ్లి ఓటమి చెందారని అన్నారు. మరోసారి విజేతలుగా నిలిచేందుకు తమ బాల, బాలికల జట్లకు తగినంత శిక్షణ ఇస్తామని చెప్పారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీలు చాలా సంతృప్తికరంగా జరిగాయని, ఎలాంటి లోటు, పాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించిన జడ్‌పిటిసి గజ్జల శృతిశీన్ రెడ్డి, రాష్ట్ర షూటింగ్ బాల్ కార్యదర్శి పరశురాముడు, రమణా రెడ్డి, నరేష్, నాగరాజ, కెవి పల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైవి రమణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనంతపూర్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కోశాధికారి ప్రసన్న కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అఖిల్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, సిద్ధ, ధనంజయ, బాల బాలికల జట్లు పాల్గొన్నాయి.

రికార్డులను పరిశీలిస్తున్న డిఆర్ఎం

మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-నందలూరు

రన్నింగ్ రూమ్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ మనీష్ అగర్వాల్ సూచించారు. శుక్రవారం ఆయన నందలూరు రైల్వే కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రన్నింగ్ రూమ్‌కు సెంట్రల్ పాయింట్ అయినందువల్ల కొన్ని కార్యాలయాలు తరలింపు గురించి కేంద్రానికి నివేదించాలని, దీని ద్వారా రైల్వే ఉద్యోగులకు ఉపయోగంగా ఉంటుందని వారు సూచించారు. ఆదేశాలు జారీ చేశారు. నందలూరు క్రూ సిస్టం తరలింపు ఇప్పట్లో లేదని స్పష్టం చేశారు. గుంతకల్, రేణిగుంట రైల్వే స్టేషన్ల మధ్య ఎర్ర గుంట్ల సెంటర్ పాయింట్ అయినందువల్ల కొన్ని కార్యాలయాలు తరలింపు జరిగిందని అన్నారు. నందలూరు అభివృద్ధి పనులపై పరిశీలన చేయడం జరుగుతుందని తెలిపారు. మేనేజర్‌తో పాటు సీనియర్ డివిజనల్ ఆపరేటింగ్ మేనేజర్ డాక్టర్ శ్రవణ్‌కుమార్, సీనియర్ డిఇఎన్ సి.వీరయ్య, సీనియర్ డిఇఇఎన్ ఎలక్ట్రికల్ సంజీవ్ కుమార్, ఎడిఎన్ సయ్యద్‌మహమ్మద్ అలీ, ఎస్ఎంఆర్ కమ లాకర్, సిసిఐవేణుగోపాల్, రైల్వే అధికారులు, ఆర్‌పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

ఏప్రిల్‌లో అద్దె గదులకు వేలంపాట

- కమిషనర్ పి.ఆర్.మనోహర్ వెల్లడి

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

'వేలానికి నోచుకోని అద్దెగదులు, ప్రభుత్వ ఆదాయానికి గండి' అనే శీర్షికతో ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా నగర పంచాయతీ పరిధిలోని అద్దె గదులకు వేలం పాటలు జరగలేదన్న మాట వాస్తవమేనన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో బహిరంగ వేలంపాట నిర్వహిస్తామని, అద్దె గదుల్లో ఉన్న వారి చేత బాడుగ కట్టించి ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూస్తామని తెలిపారు. నగర పంచాయతీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.

ఘనంగా మేరా మట్టి..మేరా దేశ్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేరీ మట్టి మేర దేశ్ అమృత్ కళశ యాత్ర కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఆర్.సురేష్ ఆధ్వర్యంలో దేశభక్తి నినాదాలతో కళశ యాత్ర ప్రారంభించారు. మేరా మట్టి - మేరాదేశ్ ఓ బృహత్తర కార్యక్రమమని, దేశ ప్రజలను కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేయడం జరిగిందన్నారు. నగర పంచాయతీ కమీషనర్ పి.ఆర్.మనోహర్, డిటి నందిశెట్టి, నెహ్రూ యువ కేంద్ర, యూత్ కరాటే క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఆర్.సురేష్‌లు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, రమేష్‌రెడ్డి, సిఆర్ చిన్నిక్రిష్ణ, వాలం టీర్లు పాల్గొన్నారు.



ఎపిఎండిసి ఎండి వెంకటరెడ్డిని సన్మానిస్తున్న మురళీమోహన్ రెడ్డి

ఎపిఎండిసి ఎమ్‌డి వెంకటరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ఎపిఎండిసి ఎమ్‌డి విజి వెంకటరెడ్డిని ఎబిసిపిఎల్ డైరెక్టర్లు కందుల మురళీమోహన్‌రెడ్డి, జి అశోక్‌కుమార్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎపిఎండిసి ఎండి వెంకటరెడ్డి, ఎబిసిపిఎల్ కంపెనీని పరిశీలించి ప్లాంట్‌లో జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. లోగ్రేడ్, హై గ్రేడ్ వాటి ప్రాసెసింగ్ విధానాన్ని గురించి ఆయన ఆరా తీశారు. ప్రాసెసింగ్ విధానం గురించి కంపెనీ డైరెక్టర్ మురళీమోహన్ రెడ్డి ఎండికు వివరించారు. కార్యక్రమంలో సిఇఒ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి- తంబళ్లపల్లి

మండలంలో పలు ఆలయాలలో ఆరవరోజు శుక్రవారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లయ్య కొండపై వెలసిన గౌరీదేవి ఆలయంలో అమ్మవారికి పూజారి శేఖర్, సరస్వతీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. మహిళలు భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలలో మొక్కులు తీర్చుకున్నారు. **పీలేరు:** విజయదశమి పండగ సందర్భంగా నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీలేరు పట్టణంలోని రాజారావు వీధి అంకాళమ్మ శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను కనుల పండువగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ఆరవ రోజు అంకాళమ్మ సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : RAJAMPET

E.P.No. 32/2013 In O.S.No. 80/2021

కొనిరెడ్డి సుజాత, W/o సుబ్బారెడ్డి, కె.ఎస్.ఆగ్రహారం గ్రామం, ఓబులవారిపల్లె మండలం, అన్నమయ్య జిల్లా. Represented by Special Power of Attorney Holder Namely నూకా మహేశ్వర్‌రెడ్డి, S/o శివారెడ్డి, డోర్‌నెం.7/493, నూక్కనేశ్వరం, రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లా. ...డిక్రీ హోల్డర్

Vs

1. షేక్ గఫూర్ సాహెబ్, S/o ఖాసిం సాహెబ్, డోర్‌నెం.9/629-13, రంగనాయకులపేట, రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లా.
2. షేక్ మస్తాన్‌సాహెబ్, S/o గఫూర్ సాహెబ్, డోర్‌నెం.8/308, గాంధీనగర్, రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లా.
3. షేక్ నజీర్‌బాషా, S/o గఫూర్ సాహెబ్, డోర్‌నెం.9/629-13, రంగనాయకులపేట, రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లా.

NOTICE

పై డిక్రీహోల్డర్, జడ్జిమెంట్ డెటార్లు అయిన మీ ముగ్గురి క్రింది షెడ్యూలు ఆస్తిని పై డిక్రీహోల్డర్ E.P.లో పై రాజీ కోర్టు నందు పక్షిక్ వేలం కొరకు మీకు వేలం నోటీసు ఇవ్వ దలచుకొను, ఈ విషయమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 1-11-2023వ తేది ఉ॥10.30 గం॥లకు పై రాజీ కోర్టు నందు హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల రాజీ కోర్టు వారు ఈ కేసును మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

SCHEDULE

House property situated at Kadapa District, Pullampet Sub-district, Kodur Mandal, Kodur Gramapanchayat, 7th ward, R.S.Road Southern side main, Kodur Village lands, S.no.682/2, beaing D.No. 7/559;

Boundaries:

East: House of Gottam Kondaiah

West: House of Shaik Bashu Saheb

North : R. S.Raod. South : Panchayat Road

MEASUREMENTS:

East-West: Northern Side: 10 1/2 feet (15.16M)

Southern Side: 10 feet 1 1/2 inches (3.07M)

North-South: Eastern Side: 31 1/2 feet (9.55M)

Western Side: 21 feet 4 1/2 inches (6.48M)

Consist of 1st and 2nd floor with same measurements and all other attachments like wooden doors, windows, almeras and electrical fittings.

//By Order of the Court//

S.MADHU SUDHANA RAO

Advocate,

RAILWAYKODUR

విజృంభిస్తున్న విషజ్వరాలు

జ్వర పీడితులతో కిటకిటలాడుతున్న ఆస్పత్రులు

ప్రచార సభలకే పరిమితమైన జగనన్న ఆరోగ్య సురక్ష

పేద ప్రజలను పిండుతున్న ఆర్ఎంపిలు

ప్రజాశక్తి-పుల్లంపేట

వాతావరణంలో మార్పులతో సీజనల్ వ్యాధులు మళ్లీ విజృంభిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో విష జ్వరాలు పెరుగుతున్నాయి. తాగునీటి వనరులు కలుషితం కావడం పట్ల జలుబులు సోకే వారి సంఖ్య భారీగానే ఉంది. ఊళ్ళలో సగం మంది ఏదో ఒక అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్లు మందుల కొరత వల్ల జనం అనివార్యంగా ప్రయివేట్ ఆసుపత్రులకు వెళుతున్నారు. ప్రతి గ్రామంలో ఉండే ఎఎన్ఎం ఇంటింటికి తిరిగి సర్వే చేసి రక్త పరీక్షలు నిర్వహించాలని ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పుడు జ్వర పీడితులు, డెంగీ బాధితులు ప్రయివేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. చాలామందికి విష జ్వరాలతో ప్లేట్ లేట్స్ పడిపోతున్నాయి. పరీక్షలకే రోజుకు వెయ్యి రూపాయల వరకు పెట్టాల్సి వస్తోందని ఆవేదన చెందుతన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరుతో అధికారులు, పాలకపక్ష నేతలు సభలు పెడుతున్నారు. అక్కడ వైద్యం కన్నా ఉపన్యాసాలు ప్రచార కార్యక్రమాలకు ఎక్కువగా కనిపిస్తున్నాయనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. వాస్తవంగా ఏదో రకమైన అనారోగ్య సమస్యతో ఉండేవారు గ్రామాల్లో ఉండే ఆర్ఎంపీలను కలుస్తున్నారు. అక్కడ తగ్గకుంటే పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కడ పరీక్షలు చేసే పరిస్థితి లేదు. ఏదో జ్వరం చూసి పారా సెట మాల్ వంటివి ఇచ్చి పంపుతు న్నారు. పట్టణ కేంద్రాలు తాలూకా కేంద్రాల్లో ఉండే ప్రభుత్వాసుపత్రిలో కొంతమేరకు వైద్యం అందుతున్నా మండల కేంద్రాల్లో దాదాపుగా ప్రభుత్వ వైద్యం ఎండ మావిగా ఉంది. ఇప్పుడు ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పేరుతో సర్వేలు సమాచారం పంపడం నివేది కలతోనే కాలం గడుస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉద యాన్నే ఆసుపత్రులకు వెళ్లి రోగులను చూసే పరిస్థితి కూడా ఉన్న కొద్ది మంది వైద్యులకు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వారం పది రోజుల నుంచి జ్వరాలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి. వైద్యులు సిబ్బంది మందులు అందుబాటులో ఉంచితే పేదలకు మేలు జరుగుతుందని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం వైరల్ ఫీవర్‌తో పాటు డెంగీ కేసులు పెరు గుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. దోమల నివారణకు చర్యలు కనిపించడం లేదని, పంచా యతీల్లోనూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

జ్వరంతో బాధపడతున్న చిన్నారులు

చుక్కల భూముల క్రమద్ధీకరణకు గ్రీన్‌సిగ్నల్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చుక్కల భూముల క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ జిఒ ఇచ్చారని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రైల్వేకోడూరులోని మండల సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ జాషువా ఆధ్వర్యంలో ఎంపిపి భవాని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్వజారెడ్డి మాట్లాడుతూ డికెటి భూములు ఇరవై సంవత్సరాలు దాటిన వారికి కూడా రిజిస్ట్రేషన్ చేయించి ఆ భూములు విక్రయించే హక్కు కూడా ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఇరవై ఏళ్లు దాటిన డికెటి భూములు కలిగిన వారు వారి భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని ఆయన తెలిపారు. తహశీల్దార్ రామ్మోహన్ మాట్లాడుతూ చుక్కల భూములకు సంబంధించి జిల్లాలోనే అధికంగా కోడూరు మండలంలో 1793 మందికి చెందిన భూములు క్రమబద్ధీకరణ చేసినట్లు తెలిపారు. రేషన్ పంపిణీకి సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సర్పంచులు, ఎంపిటిసిలు వారి పరిధిలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు వాటికి పరిష్కార మార్గాలు చూపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి సభ్యులు కోటరత్నమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, జడ్‌పి కో-ఆప్షన్ సభ్యులు అన్వర్‌బాషా, సర్పంచులు దార్ల చంద్రశేఖర్, హరికృష్ణరెడ్డి, రామకృష్ణ, సుబ్రహ్మణ్యంరాజు, చెంగల్‌రెడ్డి, గోపి, సుబ్బయ్య, ఎంపిటిసిలు, మహేశ్వర్‌రెడ్డి, రౌఫ్‌బాషా, శ్రీవాణి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

గడపగడపకు కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

-ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-కలకడ

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కదిరాయ చెరువు పంచాయతీలోని చెరువు ముందరపల్లి, కదిరాయ చెరువు, చిన్నగోగుల వారిపల్లి, వడ్డేపల్లి, నడిమివడ్డిపల్లి, బాట వారివడ్డిపల్లి, బొంతలవారిపల్లి తదితర గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ ఫలాలు ప్రజలకు ఏ రీతిలో అందుతున్నాయి, ఎంత మంది తీసుకుంటున్నారు, పథకాలు ద్వారా ఎంత మంది లబ్ధి పొందుతున్నారు, అన్న విషయాలపై ఆరా తీసినట్టు తెలిపారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కావలసిన ధృవీకరణ పత్రాలు కోసం వివిధ రకాల కార్యాలయాలు చుట్టూ తిరగకుండా తమ తమ పరిధిలో ఉన్న సచివాలయాలలోనే ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు ఏ సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే వెనువెంటనే పరిష్కరించేందుకు మీకు నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజలకు భరోసా ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు కిషోర్, మండల పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, ఎస్ఐ తిప్పేస్వామి, ఇఒపిఆర్‌డి లతీఫ్‌ఖాన్, విఆర్ఒ రామకృష్ణ ,సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అరికట్టాలి : డిఎల్‌డిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రజాప్రతినిధులు గ్రామ, మండల స్థాయి కమిటీలు చొరవ చూపాలని డిఎల్‌డిఒ లక్ష్మీపతి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్యవివాహాల నివారణపై గ్రామస్థాయి కమిటీ సభ్యులకు ఐసిడిఎస్ సిడిపిఒ సుజాత తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత జిల్లాగా చేయడానికి క్షేత్రస్థాయిలో తీసుకోవలసిన చర్యలను సూచించారు. అందులో భాగంగా మండల, గ్రామ కమిటీలను ఎంపిక చేసినట్లు తెలిపారు. మండల, గ్రామస్థాయిలోనూ బాల్య వివాహాల నివారణ పై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా సచివాలయాల్లోని మహిళా పోలీసులు బాల్యవివాహాలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రజల సైతం బాధ్యతగా మైనర్లకు వివాహాలు జరగకుండా ఆపేందుకు తమ వంతు బాధ్యత తీసుకొని అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. కల్యాణ మండపాలు, ఆలయాలలో మైనర్లకు వివాహాలు జరిపించేందుకు ప్రయత్నిస్తే వెంటనే సంబంధిత యాజమాన్యం సమాచారం తెలియజేయాలని సూచించారు. వివాహానికి కచ్చితంగా అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తిగా నిండి ఉండాలని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సి ఆర్ మంజుల, ఎంపిడిఒ శేషగిరిరావు, మెడికల్ ఆఫీసర్ రమేష్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ శివరామిరెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్ భానులక్ష్మీదేవి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌డిఒ లక్ష్మీపతి

తంబళ్లపల్లి: మండలంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎంపిడిఒ సురేంద్రనాథ్ కోరారు. శుక్రవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం జరిగింది. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను వివరించి బాల్యవి వాహలును అడ్డుకోవాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుంటే ముందస్తు సమాచారం తో వాటిని నిలుపుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంఇఒ త్యాగరాజు, ఎపిఎం గంగాధర్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాధా, ధనలక్ష్మి, కుసుమ కుమారి, పంచాయతీ కార్యదర్శి లు, అంగన్వాడీ ఆశ కార్యకర్తలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఆర్‌బికెలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ గిరీష

రైతులకు ఎరువులు సకాలంలో అందాలి : కలెక్టర్

ప్రజాశక్తి-రామాపురం

రైతు భరోసా కేంద్రాలలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ గిరీష ఆర్‌బికె సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం రామాపురం మండల పరిధిలోని నల్లగుట్టపల్లె రైతు భరోసా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల పరిధిలో సాగయ్యే విస్తీర్ణానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు రైతులకు అందుబాటులో ఉంచుకోవాలని ఆర్ బికే సిబ్బందిని ఆదేశించారు. ఆర్ బికే పరిధిలో రైతులకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీస్తూ రైతులకు లాభసాటి సాగుకు అవసరమైన మెలకువలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా నల్లగుట్టపల్లె రైతు భరోసా కేంద్రంలోని కియోస్క్ మెషీన్‌ను, మాయిశ్చర్ మీటర్‌ను, కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్‌బికెలోని వివిధ రికార్డులను నేమ్ బోర్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ రంగస్వామి పాల్గొన్నారు.

మహారాజశ్రీ కదిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.NO:18/2020

Between:

పఠాన్ తాజుద్దీన్ ఖాన్ ...వాది

V/S

గూడూరు సౌభాగ్యవతి వగైరాలు ...ప్రతివాదులు

పై దావాలోని 13వ ప్రతివాది (సయ్యద్ యస్మిన్) అయిన మీరు 30/10/2023 వ తేదిన పై కోర్టు నందు ఉదయం 10:30 గం॥లకు హాజరు కావలెనని ఉత్తర్వు వేసినారు. మీరు స్వయంగా గానీ, లేదా లాయర్ ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది:30/10/2023

స్థలం: కదిరి

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

ఎ.గంగిరెడ్డి, బి.ఎ., బి.ఎల్,

వాదితరుపు, కదిరి

చంద్రబాబుకు మద్దతుగా సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-ములకలచెరువు

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండి త్వరగా బెయిల్ పై బయటకు రావాలని టిడిపి మండల కన్వీనర్ పాలగిరి సిద్ద, శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ సర్పంచ్ రామకృష్ణ అన్నారు. గాంధీ జయంతి రోజుల శ్రీకాకుళం జిల్లా రణస్థాలం మండలం, నారువ గ్రామానికి చెందిన మాజీ సర్పంచి రామకృష్ణ ఆధ్వర్యంలో రామసూరి, ఆదినారాయణ, సుందర్ రావు, రమేష్ లు కుప్పం వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. వీరి సైకిల్ యాత్ర గ ములకలచెరువుకు చేరుకుంది. వీరికి మండల టిడిపి కన్వీనర్ సిద్ధతో పాటు పలువురు నాయకులు సంఘీబావం తెలిపి విడిది, భోజన సౌకర్యం కల్పించారు. సైకిల్ యాత్ర మదనపల్లె, పుంగనూరు, పలమనేరు మీదుగా కుప్పంకు. చేరుకుంటుందన్నారు. సంఘీభావం తెలిపిన నాయకులు కెవి రమణ, శివన్న, కేశవులు, రామాంజులు, సోముశేఖర్, ఆది, ఇమామ్బాషా, షామీర్ పాల్గొన్నారు.

సైకిల్‌యాత్రకు సంఘీభావం తెలుపుతున్న మండల టిడిపి నాయకులు

స్పాసెలూన్‌ను ప్రారంభిస్తున్న బేపారి మహ్మద్‌ఖాన్

స్పా సెలూన్ ప్రారంభం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పట్టణంలోని కొత్తపేట రాజు స్కూల్ ఎదురుగా లెట్స్ రిలాక్స్ స్త్రీలు, పురుషుల స్పాసెలూన్‌ను శుక్రవారం మైనార్టీ జిల్లా అధ్యక్షులు బేపారి మహమ్మద్‌ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వేంపల్లి దివాకర్‌రెడ్డిని అభినందించారు. మార్కెట్లో ఉన్న పోటీని తట్టుకొని నూతన వ్యాపార రంగంలో అడుగుపెట్టిన దివాకర్‌రెడ్డి వ్యాపారం అందరి మన్ననలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అందరికీ అందుబాటు ధరలు ఉంచి వ్యాపారం మరింత ముందుకు తీసుకుపోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, కౌన్సిలర్ అన్నా సలీం, వైసిపి నాయకులు సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దేవేంద్ర, కొత్తపల్లి ఇంతియాజ్ పాల్గొన్నారు.

నేడు ఆలయ భూములకు వేలం

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండల పరిధిలోని శ్రీ యోగ నేలమల్లేశ్వర స్వామి ఆలయ భూములను కౌలుకు శనివారం వేలం వేయనున్నట్లు ఆలయ ఇఒ మంజుల తెలిపారు. శనివారం తవళం గ్రామ సచివాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆలయ భూములకు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన రైతులు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. వేలంపాటలో భూములను దక్కించుకున్న వారికి కౌలుకు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఎంపీ, ఎమ్మెల్యేల సాయం మరువలేనిది

ప్రజాశక్తి-బి.కొత్తకోట

స్థానిక నగర పంచాయతీలో గత 17న ఎంపీ పి.వి.మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డిలు సొంత నిధులతో పేద మహిళలకు ఉపాధి కొరకు ఉచితంగా 150 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. శుక్రవారం మునిసిపల్ కార్యాలయం ఆవరణంలో మహిళా లబ్ధిదారులు ఎంపీ పి.వి.మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ పేదలంటే పెద్దిరెడ్డి కుటుంబానికి అభిమానమని, వారి సహాయం మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి ఉపాధ్యక్షులు మాలిక్, నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్ మనోహర్, షేక్ మేనేజర్ రమాదేవి, సమీవుల్లా, లక్ష్మణ, రాము, సబ్జాన్, డి.శశిభూషణ్, సబ్జీ, పవన్ రాయల్, ఢిల్లీ, నజీర్ ఉల్లా, వలీ బేగ్, హరి,శీన పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ రంగయ్య

పశుగణాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని ఉగ్రామాలలో పశుపోషణపై పాడి రైతులకు అవగాహన కల్పించి పశు గణాభివృద్ధికి కృషి చేయాలని పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగయ్య కోరారు. శుక్రవారం స్థానిక పశు వైద్యశాలలో పెద్ద మండ్యం, తంబళ్లపల్లి పశువైద్యులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. టిఎఇజిపి పథకం ద్వారా పాడి ఆవుల పోషణకు 35 శాతం సబ్సిడీతో రైతులకు ఐదు లక్షల వరకు రుణాలు ఇస్తారన్నారు. ఈ విషయాన్ని రైతులకు వివరించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఎన్ఎల్ఎం ద్వారా 50 శాతం సబ్సిడీతో పందులు, మేకలు, కోళ్లు గొర్రెలు ఎంచుకునేందుకు రుణాలు ఇస్తారన్నారు. రైతుల ఏర్పాటు చేసుకునే యూనిట్‌ను బట్టి రుణాలు అందజేస్తారన్నారు. వైద్య సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి పశువులకు సకాలంలో మెరువైన వైద్య సేవలు అందించాలన్నారు. విధి నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం చేయరాదన్నారు. సమావేశంలో ఎడి సుమిత్ర, డాక్టర్లు విక్రమ్ రెడ్డి, సృజనశ్రీ, జెఇఒలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఆరోగ్య సురక్ష పేదలకు వరం : ఎంపిపి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు వరంగా నిలుస్తోందని ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లె కస్పాలో సర్పంచ్ చంద్రమ్మ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమంలో కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని అన్నారు. విద్యా వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనువాసులు, ఎంపిటిసిలు శంకర్‌నాయుడు, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్‌రెడ్డి, సర్పంచులు గడ్డం కళ్యాణి ప్రభాకర్‌రెడ్డి, శిద్దక నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ దేవేంద్ర రెడ్డి, వెంకట్రమన, సబ్బయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

నందలూరు : పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సౌభాగ్యమ్మ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పొత్తపి గ్రామ పంచాయతీ కుంపినీపురం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ విజయ్‌కుమార్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి డిఒ సౌభాగ్యమ్మ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి రోగులపై ఆరా తీయడం జరిగిందని, వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, వైద్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ విప్ రాక

పుల్లంపేట : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పివిజిపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని కొండంపల్లి, అరుంధతి వాడ, దేగవాండ్లపల్లి, బలిజపల్లి తదితర గ్రామాలలో శనివారం నాడు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, రైల్వే కోడూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి రానున్నట్లు ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌లు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు పాల్గొనాలని తెలియజేశారు.